వాన కురిసే సాయంకాలం.

వెలుగుకీ, చీకటికీ నడుమ నిల్చిన వంతెన వానకు తడిసి అర్ద్రమౌతున్నది. నల్లని మబ్బులు ముసురుకొన్నాయి. కాని, ఆ బూరుగ చెట్టుప్రక్కన రెండు తెల్లని వెండి మబ్బులు రాతిగుండె పలికిన మంచిమాటల్లా కనిపిస్తున్నాయి. అంతా చినుకు. సన్నని కొవ్వొత్తి కాంతి నీడన కూర్చొన్న వాకు ఈ సార్ద్ర సంధ్య బహు ఉత్తేజకరంగా కన్పిస్తున్నది.

హృదయపు చివరల్ని ఎక్కడో స్పృశించి వస్తులుతున్నది. దీన్ని బొమ్మగా దాచుకొంటే! ఆలోచన రావడం తరవాయి, నా బొమ్మల పెట్టె తీశాను. దీన్ని తీసి ఎన్నాళ్ళయిందో రంగులూ, కుంచెలూ, రంగులు కడగని పాత్రలూ ఒక అరలో ఉన్నాయి వాటన్నిటినీ తీసి ప్రక్కన పెట్టాను తరువాత బొమ్మకు ఏదైనా కాగితం వుందేమోనని పాతబొమ్మల్నీ, సగం రంగు వేసిన బొమ్మల్నీ, స్కెచ్‌లుగా మిగిలిపోయిన కాగితాల్నీ, అన్నిటినీ తీస్తూ సరదాగా కూర్చొని చూస్తున్నాను. నేను వేసిన మంచి బొమ్మల్లాంటివి నా దగ్గర లేకుండాపోయాయి. ఒక్క శీతాకాలపు వుదయాన్ని గీసిన బొమ్మ మాత్రం గోడకు మిగిలిపోయింది. పోతే, ఈ పెట్టెలో మాత్రం చిన్ననాటి నుంచీ పారెయ్యలేక దాచిన అసంపూర్తి చిత్రాలు. స్కెచ్‌లుమిగిలాయి వాటన్నిటినీ చూస్తూ వుంటే ఒక్కొక్క ఏడు వెనక్కి ఊహల్లోకి వెళ్ళిపోతుంటాను ఒక్కొక్క బొమ్మే తీస్తున్నాను మా రెండో చెల్లి బొమ్మ, వేసవి సాయంకాలం, ఎవరో చీనా చిత్రకారుని బొమ్మకు అనుసరణ చేసిన స్కెచ్ - ఇలా తీస్తూ చూస్తూ వున్న నేను ఒక కాగితం దగ్గర ఆగిపోయాను

ఉన్నటుండి కొవ్వొత్తి ఆరిపోయింది. మెల్లిగా చీకటి వస్తున్నది ఆ వెండి మబ్బులు మాత్రంకొద్దిగా పెద్దవయ్యాయి నాన మాత్రం సన్నగా. చిన్నగా అలానే ఉన్నది. అందంకోసం ఒక వాతావరణం కోసం కొవ్వొత్తి వెలిగించుకొని ఈ కుటీరంలో కూర్చొన్నాను. కాని గాలి పెద్ద దవటంతో స్విచ్‌ని ఆశ్రయించాను.

ఇప్పుడు ఆ కాగితంమీది బొమ్మ స్పష్టంగా కన్పిస్తున్నది అది అవును. అది మాష్టారు గీస్తూగీస్తూ తన గొడవల్లోపడి నాకిచ్చేసినది అది స్కెచ్ కాదు. బొమ్మే. పూర్తిగాగీసి పెన్సిల్‌వర్క్‌పూర్తిచేసినదే. దానికి రంగులు వేయమని అడిగానుకూడా. ఆ బొమ్మ అది ఒక పోర్ట్రెయిటుకాని. అంతకన్నా మరేవీకాదు. ఒక సామాన్యమైన పీస్. ఒక తురాయిచెట్టూ. అక్కడ సగం ఆగినట్టుండే ఒక బండి. చెటునీడ. అంతే ఇందులో ఆర్టిస్ట్ ఎక్కడ కనిపిస్తాడు? ఇది ఏం బొమ్మ అని అప్పుడు ఎవరో అన్నారుకూడా. కాని ఇందులో నాకేదో అవ్యక్త వాతావరణంకన్పించింది. ఆ మధ్యాహ్నపు ఎండలో సగం ఆగినట్టుండే ఆ బండి నిశ్శబ్దంగా వుండే ఆ చైతన్యం నన్నెంతో ఆకట్టుకొన్నాయి. ఒక్కసారి ఆ బొమ్మను మరింత దగ్గరగా చూశాను. ఊహ చాలాచాలా వెనక్కు పరిగెత్తింది. మనస్సు బరువుగా లోపల అంతా అది పెరిగి పెరిగి శరీరమంతా నిండిపోయినట్టూ. గుండె చప్పుడు ప్రతి రక్తనాళంలోనూ చేరి ప్రతిధ్వనించినట్టూ, కితకితలు పెటినట్టు. ఆ తర్వాత అలా అలా విపరీతమైన నిర్వేదం ఆవరించినట్టూ అనిపించింది అంతకన్నా చాల అనుభూతి కల్గిందేమో

మాష్టారు ... మాష్టారు ఈ బొమ్మనిండా మాష్టారే. సగం ఆగిన బండి చక్రంలో సగం ఆ నవ్వుతూ ఆగిన మాష్టారు, విరగబూసిన తురాయి చెట్లులో, మేరువర్వతం లాంటి ఆయన వ్యక్తిత్వం, నాకు కన్పించే ఆ మధ్యాహ్నపు ఎండ గాలిలో మాష్టారి నుదుటిమీదవట్టిన చెమటగుర్తువస్తున్నాయి. రంగులుచూశాను. తెల్లరంగులేదు. ఆకాశంలోతెల్లమబ్బులుచెదిరిపోయాయి ఆరిన కొవ్వొత్తి గాలికి పడిపోయింది నిశ్శబ్దంగా బొమ్మను తీసుకువచ్చి టేబుల్‌మీద పెట్టాను పెటె మూసేసి అప్పుడే అటుకులు తిని వదలిపెట్టిన పళ్ళెం కడిగి, తుడిచి. గ్లాసులో నీళ్ళుతీసి. అవి అక్కడ ఉంచాను. ఎరుపూ, పసుపూ, లేత ఆకుపచ్చ, ముదురాకుపచ్చ. మట్టిరంగూ. నలుపూ తీసి టేబుల్‌మీద పెట్టాను. ఒక కవిత చెప్పాలంటే కొన్ని ముడిభావాలు చాలు. మిశ్రమము చేయటమూ, రంగులు వేయటమూ నేర్పుగాఉంటే పిచ్చిగీతల్లో చక్కని ఆకర్షణ చూపించవచ్చని మాష్టారి పాఠం. అందుకనే ఏ హంగులూ, పనతులూ లేకున్నా. అందుబాటులో ఉన్న వాటతోనే బొమ్మలు వెయ్యటం నేర్చుకొన్నాను ఇప్పుడు ఈ బొమ్మను రంగు చేయాలి అయితే యెక్కడినుంచి ప్రారంభించటం? ఎలా ఈ బొమ్మ ఆకర్షణీయమై వెలుగును చూశగలదు? ఎక్కడా పొరపాటు చేయకుండా ఏ మూలా ఏదీ



1980 సంక్రాంతి కథల పోటీలో మొదటి బహుమతి రు. 1500/- గెలుచుకున్న కథ

లోపించకుండా ఈ బొమ్మను ఎలా రంగు చేయాలి? కుంచెను నీటిలో ముంచి ఒక్కసారి విదిలించి మట్టి రంగులో ముంచి తీశాను.

ఎప్పటిలాగే ఆ రోజూ బడిలో అడుగు పెట్టిన నాకు అటెండర్ చిట్టి వెంకన్నతో మాట్లాడుతూ ఎవరో ఒకాయన కన్పించాడు. కొద్దిగా వలిగిన నీలం షరాయి, దానిమీద నీలం చొక్కా, అరిగిన చెప్పులు కాసిన్ని మాత్రమే కేశాలున్న బట్టతల మాసినగడ్డమూ, కొద్దిగా మట్టి రంగులో వున్నాడాయన సోక్రటీసులా వున్నాడే అనుకున్నాను. ఇంకా పిల్లలు క్లాసుల్లో సర్దుకోలేదు ఒక్క నిమిషం పాటు ఆగి, చూసి, తిన్నగా క్లాసుకు బయలుదేరిపోయాను నేను.

మా వూరు అక్కడికి ముప్పై మైళ్ళ దూరంలో ఓ పల్లెటూరు మా నాన్నగారు ఎలిమెంటరీ స్కూల్ మాష్టరు మేము ఆరుగురం పిలలం మా పెద్దన్న చిన్నపుడే అలిగి, పారిపోయి సైన్యంలో చేరిపోయాడట. తర్వాత యిద్దరు అక్కలు. ఓ అక్కకు పెళ్ళి చేశారు. ఇంకో అక్క చదువు మానేసి యింట్లోనే. తర్వాత నేను.

జననం 1956లో తూర్పు గోదావరి ఏజన్సీ ప్రాంతంలోని ఓ పల్లెటూరులో తండ్రి శ్రీ విశ్వేశ్వర వెంకటచలపతి-ఆ ఊరి కరణం. ఎలిమెంటరీ, హైస్కూలు చదువులు అక్కడే కాలేజీ చదువు కాకినాడలో- బి. కాం. పట్టా తీసుకొన్నారు ఎం కాం చదువు కూడా పూర్తిచేసి వలికాన్ని ఎదురు చూస్తున్న ఈయన చిన్నప్పటినుంచీ వివిధ రంగాల్లో ప్రతిభను చూపి అనేక బహుమతుల్ని పొందారు తమ ఉత్సాహం వెనుక వున్న తల్లిదండ్రుల ప్రోత్సాహం అతిముఖ్యమైనది అంటూ కథా రచనలో- ఇంకా చెప్పాలంటే సాహిత్యంలోనే తమ ప్రథమ ప్రయత్నమయిన ఈ రచనకు ప్రథమ బహుమతి రావడం చాల ఆనందదాయకమని అంటున్నారు. మానవ హృదయాన్ని స్పందింపచేసే అతి కొన్ని విలువయిన శక్తులలో సాహిత్యం ఒకటనీ మనిషిని మనిషిగా

చేసే సాహిత్యమే ఉత్తమ సాహిత్యమని నేను చెప్పగలను అంటారు

—వాడ్రేవు సుందరరావు

అపురూపమైన ఆరాధనా భావానికి మానసాకాశంలో మల్లె పందిరి

చిన్నవాటి స్మృతుల్ని చెరిగిపోని స్వప్నాల్లా గురుతుంచుకొని వెన్నెల దారాలతో అల్లిన జ్ఞాపకాల తెరపై 'ఫోకస్' చేస్తే కనిపించే దృశ్యాలూ, వినిపించే రాగాలకు శబ్ద చిత్రణ!

నా వెనక వాళ్ళిద్దరూ చెల్లెళ్ళు-చిన్నపిల్లలు. మా అమ్మకి చిన్నప్పుడు ఏదో ప్రమాదంలో ఎడమచెయ్యి విరిగిపోయింది. నా ఎలిమెంటరీ చదువయి పోయాక మా పిన్ని నన్ను హైస్కూలు చదువుకోసం పట్నం వచ్చెయ్యమన్నది. మా నాన్నగారు నేనొక్కడినే మిగిలిన కొడుకుని కనక విడవటానికి బాధపడినా నా బాగు కోసం కన్నీటితోనే నన్ను అక్కడకు పంపారు మా అమ్మమాత్రం ఏమీ మాట్లాడలేక రెండు కన్నీటిచుక్కలురాల్చి రెండురూపాయలిచ్చి నన్ను పంపగల్గింది. అది చూశాక. నాకీ చదువు ఎందుకనిపించేది. ఈ చదువూ. దారిద్ర్యమూ. యివన్నీ మానవ హృదయాలమీదే దెబ్బ తీస్తున్నాయనిపించేది. వాళ్ళ హృదయాల్లోదూరి నిద్రపోయే అవకాశం ఉందా అని ఆలోచించేవాణ్ని పిన్ని అంటే మా అమ్మ చెల్లెలు. మా చిన్నాన్న పి. డబ్ల్యు. డి. ఆఫీసులో గుమాస్తాగా పనిచేసేవాడు. వాళ్ళకి ఒకచిన్నపిల్ల మాత్రం. అంతకన్నా ఎవరూ లేనందునే మా పిన్ని మనసుపడి నన్ను తీసుకువచ్చింది. మాచిన్నాన్న అదో మోసరు. ఆయన నన్ను తిట్టడు. అలాగని ఒక్క మంచిమాటా మాట్లాడడు. ఇది కొద్దిగా దుర్భరమే నాకు. ఇంతకన్నా దుర్భరమైనది ఒంటరితనం ఈ ఒంటరితనం బాహ్యంగానే కాక మానసికంగా కూడా. ఓ చెట్టును చూసినా. ఎగిరే పిట్టను చూసినా బాధ నిండిన ఆనందపు ఒంటరితనం కన్పించేది. అలాగే ఓ మేడు నడిచింది. ఇప్పుడు నేను ఏడో తరగతి సెలవులకు మాత్రం ఇంటికి వెళ్ళేవాడిని. సెలవుల తర్వాత ఇంటినుంచి వస్తున్నప్పుడల్లా- మనసు మాడుతూనే ఉండేది. అప్పుడు కేవలం పుస్తకాలు మిత్రులు ఆ దుర్భరమైన ఒంటరితనపు ఎడారిలో అపే ఆనందం సమకూర్చేవి బళ్ళో కూడా ఎక్కువగా ఎవరితోనూ తిరగటం, మాట్లాడటం ఉండేది కాదు. ఎవరూ లేరని బాధపడటం మూలంగా వచ్చిన ఒంటరితనం నా దగ్గరికి ఎవరినీ చేరనివ్వలేదు అటువంటి వందల రోజుల్లో అదీ ఒక రోజు.

ఆ రోజు మామూలుగా క్లాస్‌కు వెళ్ళి కూర్చొన్నాక కాసేపయాక ఆ మహాశయుడు గుర్తు వచ్చాడు బయటకి వచ్చి చూస్తే యెక్కడా కన్పించలేదు. లోపలికి వెళ్ళి తల వంచుకొని మెల్లిగా ఆలోచిస్తూ వుండిపోయాను ఆ వ్యక్తి రూపం నాలో వుండే కరుణ, ప్రేమలాంటి అతి సున్నితమైన స్పందనల్ని అతి సున్నితంగా కంపింపచేసింది ఆ వ్యక్తి రూపంలో జాలి గల్గించే గుణంవుంది. ముఖ్యంగా నావాళ్ళని గుర్తింపచేసే లక్షణం వుందనుకొంటాను- అందుకే మరీ మరీ వూహించాను ఆయన గురించి.

ఆ మధ్యాహ్నం యింటికి భోజనానికి వెళ్ళగానే తలనొప్పి వచ్చింది. మెల్లిగా ఒళ్ళు వేడెక్కి జ్వరం వచ్చేసింది. ఆ జ్వరం జ్వరం అయిదురోజులుగాని తగ్గలేదు బాగానీరసించిననన్నుబడిపోయిందని నేను బాధపడటంవల్ల బాబాయి చేసేదిలేక బడికి తీసుకువెళ్ళాడు. హెడ్మాస్టర్‌కిచెప్పి క్లాసుకు పంపించాడు. క్లాసుకు వెళ్ళిన నాకు ఆశ్చర్యం! ఆ వ్యక్తి. అతడు-కాదు ఆయన కుర్చీలో కనిపించాడు అంటే మాషారా? కొత్త మాసారా? ఎవరు? పేరేమిటి? దేనికి వస్తారు? ఏం చెప్తారు? ఎన్నో ఆలోచనలు, సంభ్రమం, విస్మయం.... అలాగే నిల్చిపోయాను నేను. ఆయన నా వైపు చూసి చిన్న చిరునవ్వు నవ్వి "నువ్వు ఈ క్లాసేనా, లోపలకి రా" అంటారను కొన్నాను వెంటనే తేరుకొని.

కాని ఆయన నాకన్నా విస్మయంగా నన్ను చూస్తూ ఉండిపోయారు. ఆయన కళ్ళల్లో విపరీతమైన ప్రేమ తొణికిసలాడుతోంది. ఆయన కళ్ళు వర్షించే కరుణ. దయ సూటిగా వచ్చి దిగాలుపడిన నా మొహంలో మెరిసే పెద్ద కళ్ళల్లో నిండా నిండిపోతున్నవి నేను తల వంచుకొని క్లాసులోకి నడచి కూర్చొన్నాను. ఏమిటిది ఎందుకా ప్రేమ వర్షం? ఎందుకా తీవ్ర ఉద్వేగం? ఎవరాయన? నేనెవర్ని? తల వంచుకొని ఆలోచిస్తూ తలెత్తి చూసిన నాకు ఆయన నన్నే చూస్తూండటం గమనించి తల దించి వుండిపోయాను. "మంచి పువ్వులు, పారే సెలయేరు, ఎగిరే పిట్టలు వీటన్నిటినీచూసి మనం ఎందుకు ఆనందిస్తామో తెలుసా? వాటిలో చైతన్యం ఉండి చైతన్యం కదిలే రంగుల్లో కనిపిస్తుంది. ఈ సమస్త ప్రకృతి వర్ణనయం. ఈ రంగులు మన మనోభావాల విశేషణ" ఇలా చెప్తున్నాడాయన. ఇదేమిటిది? ఈయన ఏ మాష్టారు అనుకొంటూంటంగానే గంట మ్రోగింది ఆయన వెళ్ళిపోయాడు. ఎవరీయన? అని అడిగాను. "మన ఆర్టు మాష్టారు" ఎవరో అన్నారు. ఈ పోక్రటీసు ఆర్టు మాష్టారా! ఆర్టు అంటే ...? అది ఈ నాటికీ నాకు అర్థం కాకుండా మిగిలిపోయిన ప్రశ్న. చెప్పాలంటే దానికి కారణం ఆయనే.

ఆయన్ని విభిన్నరీతుల్లో చూసినప్పుడు ఆర్టు అంటే కవిత్వమనో, ప్రేమించటమనో. బొమ్మలు గీయటమనో, నవ్వటమనో, సేవచేయటమనో లేదా తిరుగుబాటు చేయటమనో అనిపించేది.

ఆయన క్లాసుల్లో కేవలం బొమ్మలు గీయలేదు. రేఖాలక్షణాలుమాత్రమే చెప్పలేదు. ఆయన ఆయన క్లాసు లన్నిటిలో "ఆర్టు"నే చెప్పారు.

ఆ మరుసటి రోజు ఆయన క్లాసు లేదు. అరరె అనిపించింది. ఆయనకోసం చూశాను. మెల్లిగా వస్తున్ననాకు ఆయన దూరంగా మా లెక్కల మాష్టారితో నన్ను చూపిస్తూ ఏదో చెప్పటం కన్పించింది. ఇబ్బందిపడిపోయి లోపలకి వెళ్ళిపోయాను. ఇదేమిటిది? ఇది ఏ ప్రేమ? ఈ ప్రేమకు బీజమేమిటి? రీజనేమిటి? సిగ్మండ్ ఫ్రాయిడ్‌గాని అతని సైకో - ఎనాల్సిస్‌గాని ఏం జవాబు చెప్తారు దీనికి? ఇది రెండు స్పందించే గుండెల మధ్య వుండే అనుబంధమని చాల ఆలస్యంగానూ. ఇంకా, చాల అనవసరంగానూ తెలిసింది నాకు. ఆయన గురించి చాల టీచరు ఏవేవో చెప్పారు. ఆయన పేరు పొందిన ఆర్టిస్టనీ, ఆయన చేతిక్రింద వందలాది విద్యార్థులు తయారయారనీ. ఆయన చాల అభ్యర్థన మీద యిక్కడకు వచ్చారనీ. అన్నిటికన్నా ఆయనది చాల మంచి మనసనీ, సౌమ్యరూపమనీ చెప్పారు ఇవేవీ నాకు నాళ్ళు చెప్పనక్కర లేదనిపించింది. ఎందుకు చెప్పటం నాకు? మొదటి నిమిషంలోనే ఆయన చూపు నా కళ్ళని కరిగించినప్పుడే ఆ ఘన ఆర్టును సూచనా

మాత్రంగానైనా వూహించగల్గాను నేను.

ఆ తర్వాత ఆయన క్లాసు వచ్చింది. క్లాసుకు వచ్చి నవ్వుతూ పలకరించారు. పేరు పేరునా తెలుసుకొన్నారు. బోర్డు మీద ప్రతి ఒక్కరినీ తనకిష్టమైన బొమ్మ గీయమన్నారు. నేను బయల్దేరాను. ఆయన ఆపి "నీ పేరేంటన్నావు?" అన్నారు చెప్పాను నేను. "మా చిన్న పిల్లాడిలా ఉన్నావ"న్నారు. నేను వేసిన కొబ్బరి చెట్లూ. నీరు. దానిమీదపోయే పడవబొమ్మ చూసి బాగుందన్నారు. కొద్దిగా వణుకు కల్గింది. "నాకు మనుషుల బొమ్మలు రావండీ" అన్నాను "మనిషెవడు? ఈ విశాలమైన. అనంతమైన. అద్భుతమైన ప్రకృతిలో మనిషెంత? ప్రకృతిని చిత్రీకరించేవానికి మనిషి కన్పించడు. కన్పించకూడదు అవునా" అన్నారు. తల వూపి వచ్చేశాను.

అది మొదలు. నాలో వున్న ఒంటరితనపు ఎడారినిండా విపరీతమైన ఎండమావుల సముద్రం పొంగినట్లనిపించింది. ఏదో హాయి మినుకు మినుకుమనే గుండె కొవ్వొత్తికి నిర్వేదంనుంచి సన్నని తెర అడ్డుపెట్టినట్లనిపించింది. ఆనంద మనిపించింది. ఒకరోజు మా తెలుగు మాష్టారు నా గురించి ఆయనకు పరిచయం చెయ్యబోయారు. ఆయన వారిస్తూ 'నాకు తెలుసు' అన్నారు అంటే ...?

ఆ తర్వాత నన్నొకసారి రూమ్‌కిపిలిచి అడిగారాయన. అన్ని విషయాలు చెప్పాను. చిన్న నిట్టూర్పు విడిచి "బాగుంది" అనగలిగారు. నాకు మా క్లాసులో నేనే చక్కగా బొమ్మలు వేస్తాననే చిన్న గర్వం వుండేది ఇంత త్వరగా మాష్టారి దృష్టికి అనడం నాకు మరింత ఆనందం కల్గించింది. అయితే మాష్టారు ఏనాడూ "నువ్వు బాగా బొమ్మలు వేస్తావని" అనలేదు. ఒక తెలివైన కుర్రవానిపట్ల ప్రతి ఉపాధ్యాయుడూ కన్పరచే ధీమాతనపు నిర్లక్ష్యమే ఇదని అనుకొంటూ ఉండేవాణ్ణి. కాని ఆయన కంటికి ఆనింది నా హృదయంతప్ప. నా పిచ్చిబొమ్మలూ. వెర్రి గర్వమూ కాదని నేను తెలుసుకోలేకపోయాను

కొద్దిరోజుల్లోనే ఆయన బడినిండా నిండిపోయేలా ఎదిగిపోయారు. ఆయనను యిష్టపడని విద్యార్థి ఆయనకు అప్పుడుకాని మనిషీ ఎవరూలేరనే నేననుకొన్నాను నా చెవిలో ఏనాడూ ఆయనగురించి అపశ్రుతి చొరబడలేదు. ఒకరోజు హెడ్మాష్టారు ఏదో తప్పుపని చేశారని పిల్లల్ని చావబాదినపుడు. ఆయన చాటుగా కన్నీళ్ళు తుడుచుకొన్న దృశ్యమొక్కటి చాలు ఆయన్ని విద్యార్థుల దృష్టిలో ఉన్నతంగా

ఆంధ్రజ్యోతి

సచిత్ర వార పత్రిక

పోటీ కథల గురించి

ఈ సంవత్సరం పోటీ కథలను చదివాక-చాలామందికి కథానిక స్వరూప స్వభావాలను గురించిన ప్రాథమిక పరిజ్ఞానం కూడా లోపించినట్లు కనిపించి నిరుత్సాహం కలిగింది. కథానిక జీవితానికి ఎంత సన్నిహితంగా వుంటే అంత సజీవంగా వుంటుందనే సత్యాన్ని చాలామంది విస్మరించారు. పోటీ కథకు 'సబ్జక్ట్' ని ఎన్నుకోవడం విషయంలో కొత్తవారు లబ్ధప్రతిష్ఠులకంటె ముందు వున్నారు. ఎక్కువమంది లోపభూయిష్టమైన రచనా విధానానికి తోడు perverted Subjects ని ఎన్నుకున్నారు. సాధారణ ప్రచురణకు యోగ్యమైన స్థాయి కథలుకూడా ఎందుకు రావడంలేదనే చింత మాకు కలిగింది. వ్రాసేవారిలో చిత్తశుద్ధి, పరిశ్రమ, పరిశీలనా దృష్టి, అవగాహన లోపించిందేమోననే అనుమానం మమ్మల్ని బాధించింది.

మంచి కథలయుగం పరిసమాప్తి చెందబోతున్నదని మేము జోస్యం చెప్పబోవడం లేదుగాని, కొత్తవారు కొంతసూటిగా, స్పష్టంగా, ఆడంబరాలు లేకుండా చెప్పగలుగుతున్నారనే ఆశను యీ యేటి బహుమతి కథలు మాకు కలిగించాయి. అందులో ఒక కథ సన్నివేశ కల్పనకు దూరంగా వున్నప్పటికీ, ఆరాధనా భావానికి అపురూపమైన శబ్దచిత్రణ జోడించడం చేత న్యాయనిర్ణేతల మన్ననలను పొందిందని మనవి చేస్తున్నాము.

ఈ పోటీలో బహుమతులు గెలుచుకున్న కథలన్నీ స్వల్పభేదాలతో ప్రథమ బహుమతికి పోటీచేసినవే గనుక, బహుమతులలో వున్న వ్యత్యాసం కథల స్థాయిలో గుణాత్మకంగా వుండకపోవచ్చు.

యువతరం ఎక్కువ శ్రద్ధతో కృషిచేసి మన తెలుగు కథాసాహిత్యాన్ని మరోమెట్టు పైకి తీసుకురాగలందులకు ఈ బహుమతులు ప్రోత్సాహకాలుగా వుంటాయని ఆశిస్తున్నాము.

—ఎడిటర్

"రండు మా యింటికీరు పేరంటమునకు
బొమ్మలెత్తును మా పిల్ల అమ్మలార!"

—పింగళి—కాటూరి

నిలవటానికి, ఆరాధించబడటానికి!

ఆయనకు, మా హిందీ మాస్టారికీ కలిపి స్టాఫ్‌రూం ప్రక్కన ఉన్న ఒక చిన్న రూం ఇచ్చారు అక్కడ ఒక పెద్ద సుందార మొక్క, చిన్న గరుడవర్ణనం మొక్క ఉండేవి. ఆయన వచ్చాక వేసిన ఒక తీగ ఆ రెంటినీ పెనవేసుకొంటూ పోయి కిటికీమీదకు పాకింది. నేను యింటి నుంచి వచ్చేటప్పుడు మొదటగా తగిలేది ఆ రూమే. వస్తూ వస్తూ ఒక సారి కిటికీ లోంచి తొంగి చూసి, వుంటె పలకరించి వస్తూండే వాణ్ణి. ఆయన క్లాసులో పాఠం చెప్పే విధానమే విచిత్రంగా వుండేది. గాయకుడు విభిన్నధ్వనుల నుంచీ, రాగాల నుంచీ సోయగాల సరాగాలని పలికించి నట్లే ఆయన రేఖలనుంచి. వెలుగు నీడల నుంచీ ఈ విశ్వప్రకృతిని, ఆకృతిని చూపేవారు. సమర్థుడైన కుమ్మరి చేతిలో మట్టిముద్ద ఎలా అలవోకగా సాగి పాత్రగా మారుతుందో. ఆయన చేతిలో సుద్దముక్క వయ్యారంగా తిరిగి నల్లబల్ల మీద తెల్లని గీతల్ని గీసి. ఆ గీతల్లో ఏకతను చూపి ఆకర్షణ కల్గించి సత్యాన్ని ప్రబోధించేది. ఆయన ఏనాడూ బోర్డు మీద డస్టరూ కాగితం మీద రబ్బరూ ఉపయోగించనీయ లేదు. ప్రతి రేఖా అనివార్యమైనదే మనం జార్చిన మాటల్లానే. వ్యర్థంలో అర్థం చూపించటమే గొప్ప అనే వారు. ఆర్టిస్టంటే ఒక కృతికి ఏ విధంగానూ భిన్నంచని ప్రతికృతి చేయగల వాడవ్వాలి అని చమత్కరించి అటువంటి ఆర్టిను దేవుడొక్కడే అన్నారు. ఆయన నుమ్మల్ని గీయమనేవారు. గీయటమే కాదేదీ గీత కనర్హం అన్నట్టు. వంద గీతల్లో ఏ రెండు గీతలైనా బొమ్మగా భాసించగలిగే అవకాశం వుందనే వారు కేవలం పరిశీలన అనే శ్రద్ధ యివిచాలు ఆర్టినువడానికి. అని ప్రోత్సాహమిచ్చేవారు. ఆయన నాలు గ్గోడల మధ్య చెప్పిన పాఠాలు తక్కువ. అలా బయటకు తీసుకువచ్చి కబుర్లుచెప్తూ విషయం చెప్పేవారు. రవివర్మ గురించి చెప్పినా నాల్ డిస్నీ. పాబ్లో పికాసో చివరికి మన బాపుదాకా ఆయన ప్రతి ఒక్కరి గురించి చెప్పేవారు. ఆనాడు ఆయన గెర్నికా గురించి చెప్పినా. డాడా యిజం గురించి చెప్పినా. నైరూప్య చిత్ర విధానం గురించి చెప్పినా, శిల్పంలో అంతర్లీనంగా విరాజిల్లే చిత్రకళ. ప్రాచీన నదీలోయ నాగరికతలోని కుండపెంకుల మీది చిత్రతత్వం గురించి చెప్పినాకూడా, అర్థమయినా కాకపోయినా పిల్లలు శ్రద్ధగా వినేవారు డిస్నీలాండ్ గురించీ. ఫొటోగ్రఫీ గురించి తలిశెటి రామారావు బొమ్మలగురించీ చెప్పేటప్పుడుమాత్రం మరింత శ్రద్ధగా, సరదాగా వినేవారు చిన్నపుడు ఆలోతరగతిలో చిన్న బొమ్మ వేయలేకపోయినప్పుడు. ఆయన్ని వాళ్ళ డ్రాయింగ్ మాష్టారు తిట్టినప్పుడు. ఈయనకు పౌరుషం రావడం సంగతీ, కాలేజి ఫీజు కట్టమనియిచ్చిన డబ్బుల్తో చార్లూ, రంగులూ, కుంచెలూ కొనుక్కొన్నవైనం సైతం చెప్పేవారు. ఆయన ఎప్పుడూ ఏ పిల్లాడినీ గట్టిగా తిట్టిగానీ, కొట్టిగానీ ఎరగరు కుంచెపట్టిన చేతితో బెత్తాన్ని పట్టడం ఆయన ఊహకందని సంగతి. ఎవరైనా అల్లరిచేస్తే వచ్చి బొమ్మవేయ మనేవారు. లేదా నవ్వించేవారు.

నా పుట్టినరోజు ఒకరోజు ఆ సంగతి తెలిసి వెంటనే ఆయన సంచీ తీసి స్వీట్స్ పొట్లాలు విప్పి అందరికీ పంచి పెట్టి చారు తప్ప అవి ఆయన పిల్లల కోసం కొన్నవన్న సంగతి మాట మాత్రంగా నైనా అనలేదు. ఒకసారి దీపావళి నిమిత్తం ప్రతిబోర్డు మీదా ఆయన ఒక బొమ్మ. మా తెలుగు మాష్టారు చిన్న వ్యాఖ్యా చూపించారు. ఇప్పటికీ ఒక వ్యాఖ్యని నేను మరవలేను అది "గుండెను గుండెమాత్రం మీటి పలికించగలదు. దీపం దీపాన్ని వెలిగించినట్లు" చాలకాలం అవి బల్ల మీదా అనంతరకాలం నాహృదయం మీదా మిగిలిపోయాయి.

నా అంతట నాకుగా ఆయనపట్ల అభిమానం, మధ్య అనుబంధం కొంత వ్యక్తంగా, కొంత అవ్యక్తంగా పెరిగాయి. రోజూ ఆయన రూమ్‌కు వెళ్ళడం, అలా బొమ్మలు చూస్తూండటం. ఆయన ఏవైనా కబుర్లు చెప్తే వినడం. అయితే నేను మాత్రం తక్కువ మాట్లాడేవాణ్ణి. అసలు మాట పెగిలి వచ్చేది కాదు. ఒకవేళ నోరు విప్పినా ఏదో పిచ్చిమాట దొర్లేది. అచ్చు మా నాన్నగారి వద్ద ఎలా వుంటానో అలా యెవరైనా పిల్లలు ఆయన్నుగానీ, ఆయన యెవర్నయినాగానీ సరదాగా పలకరించి మాట్లాడితే నా కిష్టమైన బొమ్మమీద దుమ్ము పడుతున్నట్లుండేది. ఆయన నాకు కేవలం బొమ్మలగురించి చెప్పలేదు మనుషుల గురించీ మనుషులలోని మంచితనం గురించీ, జీవితం గురించీ. దాని విలువ గురించీ చెప్పి. నా ఆలోచనాగ్నికిసమిధలు వేసేవారు. లేకపోతే మేఘసందేశానికి తనిచ్చిన రేఖా రూపాన్నో. లేదా "ఏది, హృదయేశ్వర, మరొక్క-మాటు వూపగ దోయి" అని అర్థించే రాధనో చూపించే వారు ఆయనది బాగా రేఖా చిత్రణ. అంటునా నల్లని యింకుగీతలు మాత్రమే. ఆయన జీవితంలోకూడా నలుపు, తెలుపు తప్ప మరే రంగూ లేదు.

నాకు ఎప్పుడు బాధకల్గినా, ఎప్పుడు ఒంటరితనం అనిపించినా వెంటనే అక్కడకు వెళ్ళేవాడిని అది ఒక దేవాలయంలా కన్పించేది నాకు చిత్రకాగితాలముక్కలు, సగంకాలిన బీడీపీకలూ ఉన్నా నాకే నాడూ అసహ్యమనిపించలేదు రాలిన పువ్వుల్లాగా నలిగిన పత్రిలాగా కన్పించేవి అవి సాయంకాలాలు ఎన్నో రాత్రులు గుండెపట్టలేని మానసికజ్వరాల్ని ఒంటరితనపు వరదల్ని, మంటల్ని అణచుకోవడానికి అక్కడకు పోయేవాణ్ణి. తాళం వేసిన రూమ్ ముందు కూర్చొని మోకాళ్ళలో తలదాచుకుని కూర్చుంటూ వుంటే.

.... అనిర్వచనీయం అది.

ఇంతయినా ఆయన దగ్గర మాత్రం నేను ఒక పరిధిలోనే వుండిపోయాను. ఆయన సొంత వూరేమిటో, వాళ్ళ నాన్న గారేమిటో తెలుసుకుందామని కూడా నేననుకోలేదు ఆయన నాతో ఎన్నడూ ప్రేమ కురిపించేస్తున్నట్లు మాట్లాడలేదు. మామూలు ధోరణే అయితే అందులో ఓ ప్రత్యేకత వుండేది అది తండ్రి సాధారణంగా తన కొడుకుతో మాట్లాడే తీరు. ఇలా చాలా రోజులు గడిచాయి. ఇప్పుడు ఆయన మా నాన్నగారిలాగా. అమ్మలాగా పిన్నలాగా నా జీవితంలో ఒక భాగమయి పోయారు ఇది ఏ విధమైన అనుబంధం? ఇలా అనుకొన్నప్పుడల్లా 'సహనావవతు సహనౌభునక్తు' అని అనిపిస్తూవుంటుంది. అయితే ఇది కేవలం గురుశిష్య సంబంధమేనా? కాదేమో. ఒకే కళాచుతల్లి బిడ్డల మధ్య వుండే అన్యోన్య సంబంధమని కూడా అనిపించేది.

ఒకరోజు సైన్సు క్లాసు జరుగుతోంది. వున్నట్టుండి బయట గొడవలా విన్పించింది. అంతరం బయటకు వచ్చాం అప్పటికే చాలమంది మూగారు ఒక్కసారి అటు చూసిన నాకు కళ్ళు తిరిగినట్లు అనిపించింది. మాష్టారు ... ఆయన.... నా మాష్టారు అనరను పవిత్ర సౌమ్యమూర్తి ఆవేశంతో ఊగిపోతూ. స్టాఫ్ రూం గుమ్మం దగ్గర నుంచొని "కమాన్, ఐ విల్ సీ యువర్ బ్లడ్" అని అరుస్తున్నారు. సాఫీగా సాగే ఏనుగు హఠాత్తుగా నికి రెచ్చి మహాగీంకారం చేస్తున్నట్లుంది. ఎవరికి వారే అలా విచిత్రంగా నిలబడిపోయారు. తెలుగు మాష్టారు, హిందీ మాష్టారు పరుగు పరుగున వచ్చారు ఎవరినీ లెక్కచేయని ఆయన్ని పట్టుకొని అనునయిస్తూ వెనక్కి తిప్పటానికి ప్రయత్నించి తీసుకువెళ్ళారు. గీంకరించే తొండాన్ని నగం నగం దింపుతూ, తిప్పుతూ తలను విదిలిస్తూ. తిరగలేక వెనక్కిసాగే మరపుటేనుగ కన్పించింది నాకు

ఇక నుంచీ అవన్నీ కేలండర్లో నల్లని పేజీలు మనసులో చీకటి వ్రాతలు. నల్ల బల్లనిండా గీసిన నల్ల బొమ్మలు మాత్రమే

ఆయనకి అటెండర్ జాన్ మంచి స్నేహితుడు. జాన్‌దికూడా దాదాపు అటువంటి నడకే అతను మద్దెల వాయిస్తాడు. చక్కగా పాటలు పాడతాడు. ఆ మధ్య నాను జాన్‌ని అడిగాను "ఏమిటి? మాష్టారు యిలా అయిపోతున్నారు? ఎందుకు యిలా చెడిపోతున్నారు? యిది నాకు దుర్భరమైన సంగతి నేను హృదయంలో దాచుకొనే బొమ్మ రంగులు చెరిపి చిరిగిపోతూ వుంటే చూస్తూ వుండటం మినహా ఏమీ చేయలేని దౌర్భాగ్యుణ్ణి నేను "

జాన్ చిరునవ్వు నవ్వి "ఇది చెడిపోవటంకాదు, ఇన్నాళ్ళకి నిజం తెలుసుకొన్నాడు, బాగుపడుతున్నట్టున్నాడు కానీ" అన్నాడు ఇంకేమి మాటాడగలను?

"అది సరేగాని, మొన్న హెడ్మాష్టారితో ఎందుకు అంత గొడవపడ్డారు. అంత మంచిమనిషి ఎందుకంత ఆవేశపడిపోయారు?" అని అడిగాను జాన్ చిన్న చిరునవ్వు నవ్వి "నీకు తెలియదా?" అని అడిగి, ఆగి, చిన్న నిట్టూర్పు విడిచి, "పిచ్చోడా కరిచే పాముకు సైతం నవ్వుతూ పలకరించే ఏసుక్రీస్తు ఆయన. అయితే క్రీస్తు కనక పిలాతును కూడా చరించగలిగాడు. కానీ ఈయన మనిషేగా. భంటిపిల్లాడికి జ్వరంగా ఉంది. సెలవిమ్మంటే-ఎల్లుండి ఫంక్షన్‌కి రంగు కాయితాలు కట్టి అప్పుడు యింటికి వెళ్ళు అనగలిగే సైతానుల్ని మాత్రం ఈయన భరాయించలేకపోయాడు. ఏమంటావ్? మంచికి సైతం హద్దుండాలి. ఇనుప ముక్క కదానికసిదీరా కాల్చుదామనుకుంటే కాలేది నీచెయ్యే పాపం, లోకం తెలియని అమాయకుణ్ణి కసిదీరా బాధిస్తే-గుర్తుంచుకో. నల్లపిల్లి సైతం తలపు నేసి బంధిస్తే పులిపిల్ల కావడం నీ కళ్ళ ముందే చూస్తావ్" ఇంకేమి చెప్పగలను? వచ్చేశాను.

ఈ గొడవ అయ్యాక ఇదివరకటిలా నేనాయనదగ్గరికి వెళ్ళలేకపోయాను. చాల భయం కల్గింది నాకు మూడు రోజుల తర్వాత ఆయనే పిల్చి "రావటంలేదేం" అని బుజ్జగించి బల్లమీదఉన్న కోవాబిళ్ళని

ఫోటో: శ్రీ. శ్రీనివాస్.

"నీ కోవెల ఈ యిల్లు
కొలువై వుందువుగాని
కొలువై వుందువుగాని, కలుముల రాణీ"

—దేవులపల్లి

వచ్చిపోవమ్మ మా యింటి పజ్జకీవు
పరమ కల్యాణి, మా తల్లి పౌష్య లక్ష్మి!"

పింగళి—కాటూరి

ఫొటో : ఎస్. శివన్నారాయణ, మద్రాసు

అందించాడు. ఆ తర్వాత ఆయన ధోరణి మారింది కొద్దిగా పొగరుగా, మరింత నిర్లక్ష్యంగా తిరగటం ప్రారంభించాడు. ఒకప్పుడు ఆయన మంచిని అసమర్థతగా భావించినవాళ్ళు నేడు ఆయన పొగరును సమర్థత అనుకొని పురిగొల్పుతున్నారు ఒకప్పుడు రంగు కాగితాలు కటడం దగ్గర నుంచి. గోడలకు వెల్లవేయటం, రూమ్‌లు ఊడ్చటంతోసహా ప్రేమగా, సామాజికంగా చేసిన ఆయన ఈనాడు పాఠాలు చెప్పటంకూడా మానేశాడు ప్రేమ చిలికిన ఆ మాటల్లో ఈనాడు విషం చిమ్ముతోంది. కసి కనిపిస్తోంది

ఆ రోజున ఇంగ్లీషు క్లాస్, మాస్టారు రాలేదు. పిల్లలు అల్లరి చేస్తున్నారు. నేను కవి తారాశంకర్ బెంగాలీ నవల చదువుతున్నాను. అందులో బినాయీ కళాహృదయం వున్నవాడు. కాని తన కళని గుర్తించలేని పరిసరాలతో రాజీపడలేక విపరీతంగా బాధపడుతూ చివరకి ఒక నిర్ణయానికి వచ్చాడు. ఇంతలో ఎవరో వచ్చి ఆర్టు మాస్టారు నిన్ను రమ్మంటున్నారు అన్నాడు. నేను పుస్తకం మూసేసి బయలుదేరాను. బినాయీ ఏం చేయబోతున్నాడు అన్నదే నా ఆలోచన నేను వెళ్ళి కిటికీ దగ్గర నించున్నాను. ఆయన రంగులన్నీ సర్దుతూ, బొమ్మలనీ తీసిదాచేస్తూ నోట్లో పగంకాలిన బీడీ తీసి కిటికీ మీద పెడుతూ నన్ను చూసి "మరి నన్ను హెడ్మాష్టరు వెళ్ళిపొమ్మన్నాడు. వెళ్ళిపోతున్నాను. బాగా చదువుకో" అన్నారు నాకు ఏమీ అర్థంకాలేదు బీడీ కాలిపోతోంది ఎందుకు అని అడుగుదామనుకొన్నాను "ఏమిటదీ" అని బాధపడాలనుకొన్నాను. ఏమీ చేయలేక తల తిప్పుకొన్నాను ఎవరో కుర్రాడు మామిడిచెట్టుని రాళ్ళు తీసుకొని కొడుతున్నాడు కాయ రాలటం లేదు. తగిలిన చెట్టుకే దెబ్బ తగుల్తోంది. కాయ రాలిపోయింది మళ్ళీ రాయి విసిరాడుకుర్రాడు. అటు చూడలేక ఇటు తిరిగిపోయాను. బీడీ బూడిద గాలికి ఎగురుతున్నది. ఆగలేక రూమ్‌లోకి వడిగా వెళ్ళిన నాకు చిరిగిపోయిన అనంపూర్తి చిత్రాలు, స్కెచ్‌లు ఏడుస్తూ కన్పించాయి ఈ స్కెచ్‌ని కూడా ఆయన చింపేయబోతున్నాడు. గబుక్కున లాక్కున్నాను ఇదే ఆఖరిది. పైగా ఇదే నేను ఆయన దగ్గర మొట్టమొదటిసారిగా చొరవగా ప్రయత్నించిన చర్య ఇంక ఆగలేక ఆ కాగితాన్ని తీసుకుని రూమ్‌కు వచ్చేశాను.

ఆ తర్వాత మాస్టారు వెళ్ళిపోయారు. ఆయన చాల అప్పులుచేసి యెగనామం పెట్టేశనని పొగరుమోతని, బొమ్మలు గీయటంకూడా సరిగా రాదనీ. పిరికి మనిషనీ యేవేవో చాలకాలం యెవరెవరో చెప్పుకొన్నారు. హిందీ మాష్టారు, తెలుగు మాష్టారు జాన్‌లాంటి అతి కొద్దిమంది మాత్రం మౌనంగా ఏడ్చారు

ఆయన వెళ్ళిన తర్వాత నాకు ఏడుపు వచ్చింది అడ్డుగా వున్నాయని ఆ మందార మొక్కను ఇతర మొక్కలు కొన్నింటినీ నరికేశాను.

ఆ తర్వాత ఏవో పోటీలకు వెళ్ళి ఆ కాలేజీ మేడ మెట్లు దిగుతున్నపుడు. ఆ ప్రక్కన విగ్రహం దగ్గర్నించి యెవరో పిలవటం చూసి, దగ్గరకు వెళ్ళిన నన్ను ఇంకెవరు మాష్టారు ఎత్తుకొని "బాగాచదువుతున్నావా" అని అడిగినప్పుడు మాత్రం కళ్ళు నీళ్ళతో నిండి మనకబారి ఆయన్ను సరిగా చూసే అవకాశం లేకపోయింది. ఇప్పుడు ఆ మాష్టారు ఎక్కడున్నారో ఏమో! ఎక్కడో ఏమిటి నా హృదయంలోనే ఉంటే!

కాని ఆ బొమ్మ నా హృదయపు అరల క్రింద అస్పష్టంగా మిగిలిపోయింది. పెన్సిల్ వర్క్ బొమ్మలా వుండిపోయిన ఈ బొమ్మ ఇన్నాళ్ళకు మళ్ళీ కళ్ళముందు కదిలింది ఈ బొమ్మను రంగు చేసి ఆ మాష్టారికి పంపితే... ఆలోచనల్లో నుంచి ఒక్కసారి విడివడి లోకంలోకి రావటంలో కుంచె కదిలి ఆ మట్టిరంగు చుక్కలు రెండు ఆ బొమ్మమీద పడ్డాయి. అవి నల్లగా, మరింత నల్లగా, నన్ను ఎన్నటికీ మర్చిపోలేని మాష్టారి కంటిపాపల్లా కన్పించాయి. అవి నేను మరవని రెండు కళ్ళు, అంతకన్నా నన్ను మరవని రెండు కళ్ళు. బయట వాన వెలిసిపోయింది. ఇప్పుడు నా కళ్ళు వర్షిస్తున్నాయి. ★